


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24 ఆగస్టు 2025 13 పేజీలు


## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- ఎక్కడా కనిపించని ఆట వస్తువులు
- అందుబాటులోకి తీసుకురావాలని క్రీడాకారుల వేడుకోలు

2లో






**సూర్య వీణవంక**

గ్రామీణస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అందులో ఆట వస్తువులు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. వీణవంక మండలంలో 26 గ్రామపంచాయతీలు ఉండగా స్థలం లేక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయలేదు. మిగతా 26 గ్రామాలలో ఒక్కో దానికి రెండు లక్షల రూపాయల అంచనా వేసినప్పటికి లక్ష రూపాయల వరకు చెల్లించారు. క్రీడా ప్రాంగణాలను ప్రారంభించారు. ఈ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బార్, ఆర్చీలట క్రీడా ప్రాంగణం గ్రామానికి సుమారు కిలోమీటర్ల దూరంలో యువకులకు ఉపయోగపడకుండా ఉంది. ఫొటోల ఫోజుల కోసమో.. ఆట వస్తువులను పొందడం కోసమో.. తెలియదు కానీ.. ప్రాంగణాలు ప్రారంభించిన కొద్దిరోజులే ఆటలు నిర్వహిస్తున్నట్లు ఫొటోలతో సరిపెట్టారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటి వరకు గ్రామీణస్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఏ స్థాయిలో ఉపయోగించుకున్నారు..? ఎంత మంది క్రీడాకారులను తయారు చేశారంటే శూన్యమే అని చెప్పాలి. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలం కేటాయిస్తే.. మరికొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో కొంత స్థలాన్ని కేటాయించారు. కాగా పర్యవేక్షణ లోపంతో పిచ్చి చెట్లు, ముళ్ళ పొదళ్లను క్రీడా ప్రాంగణాలు తలపిస్తున్నాయి.

## టెంపుల్ సిటీగా వేములవాడ పురోగతికి శ్రీకారం

- అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర (మిగతా 2లో)



## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలకు పకడ్బందీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

(వివరాలు 2లో)



## పెండింగ్ కేసులను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి

- జాతీయ మెగా లోక్ ఆధాలత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

2లో



# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

(మొదటి పేజి తరువాయి)

**- క్రీడా సామాగ్రి ఏమైనట్లు...?**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో పాటు ఒక్కో గ్రామపంచాయతీకి సుమారు రూ.లక్షకు పైగా విలువ చేసే క్రీడా సామగ్రిని గ్రామ ప్రజాప్రతినిధులకు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేసింది. క్రీడా ప్రాంగణాల ఉపయోగం లేకపోవడంతో.. ప్రస్తుతం ఆ క్రీడా సామగ్రి ఎక్కడుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను, క్రీడా సామగ్రిని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామీణస్థాయి క్రీడాకారులు కోరుతున్నారు.

**- నిర్వహణ లేకపోవడం...**

క్రీడా మైదానాల నిర్వహణ సరైన రీతిలో జరగకపోవడంతో, ఆట పరికరాలు పాడైపోయి, మైదానాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

**- ఆట వస్తువులు లేకపోవడం....**

క్రీడాకారులు ఆడుకోవడానికి అవసరమైన పరికరాలు లేకపోవడంతో క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి.

**- నిధుల దుర్వినియోగం....**

క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కోసం కోట్లలో నిధులు ఖర్చు చేసినా, వాటి నిర్వహణకు సరైన ప్రణాళిక లేకపోవడంతో ఆ నిధులు వృధా అవుతున్నాయి.

**- అధికారుల నిర్లక్ష్యం...**

ఈ క్రీడా ప్రాంగణాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అవి కార్యరూపం దాల్చడం లేదని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**- ప్రస్తుత పరిస్థితి...**

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణాలు ప్రస్తుతం యువతకు క్రీడారంగంలో శిక్షణ ఇవ్వడానికి బదులుగా, కొన్నిసార్లు రైతులకు పంట నూర్పిడికి, ఇతర పనులకు ఉపయోగపడుతున్నాయి. ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా మైదానాలు, క్రీడాకారులకు అనువుగా మారక పోయినా ధాన్యం కొనుగోళ్లకు, ఐకేపీ కేంద్రాల నిర్వహణకు ఉపయోగపడుతున్నాయి. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కల్లాల నిర్మాణాలు లేకపోవ డంతో రైతులు వానాకాలం సీజన్ ధాన్యాన్ని నేరుగా క్రీడాప్రాంగాణాల్లో ఆరబోసుకుంటున్నారు. దీంతో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధికి నోచుకోక నిరుపయోగంగానే మారడంతో క్రీడాకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి గ్రామంలోనూ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారడంతో, యువతలో క్రీడా స్ఫూర్తి దెబ్బతింటోంది. నూతన ప్రభుత్వం ఈ క్రీడా ప్రాంగణాలను పునరుద్ధరించి, నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల:**

పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకో వాల్లని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నేరసమీక్షలో ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు.దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని అన్నారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో తీసుకున్న చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించగలిగామని అన్నారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి



చేయలని సూచించారు.

**- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.**

ఈ నెల 27 వ తేదీన ప్రారంభంకానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు.సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు.గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

**-డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు.**

**సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా**

గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడే వారిని సంబంధిత తాసిల్దార్ల ముందు బైండోవర్ చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాల ను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ,రఘు చంధర్, రాములు, వెంకట రమణ, డి సి ఆర్ బి, ఎస్ బి, సి సి ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,కిరణ్ కుమార్ ,వేణు, సి.ఐ లు, సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ , అనిల్ కుమార్ ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెంపుల్ సిటీగా వేములవాడ పురోగతికి శ్రీకారం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు.రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**మిలాద్ ఉన్ నబి కమిటీ సభ్యులతో సీపీ సమావేశం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో శనివారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. పండుగలకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే జల్సాలు, చివరి రోజు జరిగే జులూస్ శాంతియుతంగా జరగాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ వెంకటస్వామి యాదగిరిస్వామి , ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి ,ఎస్సై భాస్కర్ రెడ్డి లు మిలాద్ ఉన్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.పోలీస్ కమిషనర్ గౌస్



ఆలం మాట్లాడుతూ ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు. నిమజ్జన ప్రాంతాలైన మనకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, డ్రైవర్లు, మెకానిక్, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో మండపాల నిర్వాహకులు అందుబాటులో ఉండాలని సూచించారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో

# గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**- గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి జరుపుకోవాలి**

**- పోలీస్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకులతో వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్గారు మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావంణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం  చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర  సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తామన్నారు.గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుందన్నారు. 24X7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ



క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదని, అలాగే జూదాన్ని నిర్వహించాలన్నారు. బలవంతపు చందాలు తీసుకోరాదని, గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదని, తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదన్నారు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలని, ప్రమాదము జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ విధానంలో అన్యాయం జరుగుతుంది

**- బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్**

**- డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఏడ్యూకేషన్‌కు వినతి**

**సూర్య, ఇల్లంతకుంట**



రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలపై పర్యవేక్షణ కొనసాగాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు రోస్టర్ విధానంలో అన్యాయం జరుగుతుందని వెంటనే వాటిని సవరించాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ కోరారు. శనివారం హైదరాబాద్ లో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్ ఐఏఎస్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా పూల బోకెను అందించి, శాలువ తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలా కిషన్,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నేతలు జాడి రాజన్న, జాదవ్ వెంకట్రావు నాయక్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వయ్యారిభామ నిర్మూలనపై అవగాహన

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలంలోని మూడపెల్లి గ్రామ రైతులకు  తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వయ్యారిభామ కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాల సమావేశం ఏర్పాటు చేసారు, మహిళా వ్యవసాయ కళాశాల కరీంనగర్ రావెప్ విద్యార్థినులు రైతులకు వయ్యారిభామ కలుపు మొక్క నివారణపై, వయ్యారిభామ వలన మానవులకు, జంతువులకు, కలిగే ఆరోగ్య సమస్యల గురించి మరియు పంటలకు కలిగే నష్టాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిఖిత, భాగ్యశ్రీ, పూజశ్రీ, దీపిక, అనిత, అంజలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు**

**- ఎస్సై రమాకాంత్**

**సూర్య, గంభీరావుపేట**



మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై రమాకాంత్ సూచించారు. శనివారం మండల కేంద్రం లోని రెడ్డి సంఘం లో గణేష్ మండప నిర్వాహకులకు ఎస్సై రమాకాంత్  గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై  మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, మండపంలో డిజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయకుని నిమజ్జన శోభాయాత్ర  రోజున శాంతియుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని. నిమజ్జనం రోజున ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర  నిర్వహించుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్, ఆర్ఐ సత్యం, సెస్ ఏ ఈ ఆనంద్ కుమార్, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మనో వికాసంపై అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యార్థి మనోవికాసం అనే అంశంపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా కళాశాల ప్రధానాచార్యులు కనక శ్రీ విజయ రఘునందన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సైకాలజిస్ట్ బలివాడ స్వప్న,దాసరి సబిత హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాలలో ఏ విధంగా మంచి ప్రావిణ్యాన్ని,ప్రతిభ పాఠవాలను ఎలా పెంపొందించుకోవాలో వారు పేర్కొన్నారు.తమలో నిగూఢమైన జ్ఞానాన్ని ఎలా పెంపొందించుకోవాలో పేర్కొంటూ విద్యార్థులకు విద్యతో పాటుగా విజ్ఞానం అవసరమని తెలియజేశారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్థిబీ ప్రాథమిక పాఠశాల సనుగులలో సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా శనివారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషదారణలో అలరించారు. పిల్లలు అధ్యాత్మిక పాటలపై నృత్యాలు చేషారు. అనంతరం ఉట్టిని కొట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మన సంస్కృతిని ముందుతరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ నాతరి నాగమణి చింతల హరిష్మా మాదవి నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌ల ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ మిత్రులకు సన్మానం...

**03..సూర్య బోయినపల్లి.**



మండల నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు మండల రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్నం ప్రసాద్, కార్యవర్గం నల్లగొండ వేణుగోపాల్, కాసారపు శ్రీధర్ గౌడ్, గజ్జల శ్రీనివాస్, సావన పెల్లి గణేష్, గడ్డం తిరుపతి, కుస రవి, శ్రీనివాస్ లను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్ర నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పుల రాజు, ఉపాధ్యక్షులు డబ్బు వెంకటరెడ్డి, దికొండ శకుంతల, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపేట  సుభాష్, పొత్తూరి సురేష్ బాబు పాల్గొన్నరు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**.సూర్య బోయినపల్లి**



ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోరేం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బాలు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వేముల చిరంజీవి, ఉపాధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాదుల్లా, కోశాధికారి రోమాల  తిరుపతి,సభ్యులు రెడ్డవేణి తిరుపతి, దుంపటి శ్రీనివాస్, బుర్ర శివ, మజీద్, సంపత్ పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 24 ఆగస్టు 2025


# ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### - ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ - కరోనా కష్టకాలంలో పెన్షన్లు అందించిన ఘనత కేసీఆర్‌ది
### - కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాడని. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా సమయంలో కూడా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేశాడని. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న సంక్షేమ పథకాల అమలులో విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో మెట్‌పల్లి పట్టణ, మండలానికి సంబంధించిన ఒక కోటి 30 లక్షల 15 వేల 80 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడంలో విఫలమైందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు.

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అభివృద్ధి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

దేశంలో ఎక్కడలేని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నాడని. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఆయనపై విధంగా మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నీతా, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, బిఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, మోరపు తేజ, కాంగ్రెస్ నాయకులు కోరే రాజ్ కుమార్, ముద్దం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన ధీరుడు... అక్షరాస్యత పెంపులో వీరుడు...

### - ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**సూర్య,రాయికల్**

జీతం వస్తే చాలు అనుకునేవారు కొందరైతే.. చదివిన దానికి సార్థకత..తీసుకున్న దానికి విలువ ఉండాలని ఉద్దేశంతో తాను నమ్ముకున్న విద్యా వ్యవస్థలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన.. ఎదురొడ్డి నిలబడుతూ విద్యావ్యవస్థ పై ఉన్న మక్కువతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలలు మనుగడలోకి తీసుకొస్తున్నారు. ఆ ప్రధానోపాధ్యాయుడు.తాను ఉపాధ్యాయ వృత్తిలో తడపడి నిలబడి ఎందరికో ఆదర్శవంతమై,నేడు అధికారుల చేత ప్రశంసలు పొందుతున్నారు అతనే రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నరసయ్య.వివరాల్లోకి వెళ్తే రాయికల్ పట్టణానికి చెందిన గట్టు రమేష్ నరసయ్య ఒకప్పుడు విలేకరిగా సమాజాన్ని మేల్కొలిపే వార్త రచనలు కొనసాగిస్తూ,సమాజం



లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తు అందరికిఆదర్శంగా నిలిచారు. నీకుంటుత దీక్షతో శ్రమిస్తూ పిల్లలను సామాజిక సేవకులుగా తీర్చిదిద్దాలని సదుద్దేశంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి ఎందరో వ్యక్తులను సమాజ శ్రేయసుకులుగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు రామాజీపేట పాఠశాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ది అనంతరం పూర్ పాఠశాలలో పనిచేసే పేరుపొంది నేడు రాయికల్ పట్టణంలో అంతరించిపోతున్న పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ దాదాపు 62 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు గట్టు రమేష్ నరసయ్య. దీనిలో భాగంగా రాయికల్ పట్టణంలో సెక్టోరియల్ స్థాయి సమావేశంలో భాగంగా రమేష్ నరసయ్య చేసిన సేవలు గాను ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ప్రశంసిస్తూ పాఠశాలకు పదివేల రూపాయల పారితోషికంతోపాటు,ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరం జీవి,ఎంపీఓ సుష్మ, మండల విద్యాధికారి రాఘ వులు,జిల్లా సెక్టోరియల్ అధికారి మహేష్,ఏపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్, రాజేష్ శ్రీనివాస్,సిఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం భౌతిక శాస్త్ర విభాగం కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ జి చంద్రయ్య మాట్లాడుతూ ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఇస్రో చేపట్టిన వివిధ అంతరిక్ష ప్రయోగాలు మానవ వికాసంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, ఈ రంగంలో ముందున్న దేశాలు ప్రపంచ భవిష్యత్తును శాసిస్తాయని, అందుకే అంతరిక్షమే హద్దుగా భారత్ ఎదుగుతోందన్నారు. ఇలాంటి కార్యక్రమానికి రూపకల్పన చేసి నిర్వహించినందుకు భౌతికశాస్త్ర విభాగాధిపతి కె. రామచంద్రం కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీ సత్యంలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టి. ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా, అధ్యాపకులు శ్రీలత, యం.డి. రహీం, వాసాల వరప్రసాద్, కుమారి నీరజ, జమున, సంగీత, ఫిజికల్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్‌లో మండల వ్యవసాయ అధికారి బి.వినీల రైతులకు నానో యూరియా నానో డీఏపి గూర్చి శనివారం అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్షేత్ర ప్రదర్శనలో భాగంగా అనేగాళ్ల శేఖర్ వరి పొలంలో ఇఫ్కో సంస్థ డెమాంస్ట్రేషన్ నిర్వహించారు. దీనిలో ఇఫ్కో కంపెనీ జగిత్యాల జిల్లా మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ రసాయనికి ఎరువులు వినియోగం తగ్గించుకొని, నానో ఎరువులను పిచికారి చేయాలని సూచించారు. నానో యూరియా పిచికారి చేయడం వలన పర్యావరణహితం అవుతుందని, నేలలో ఉండే ఉపయోగకరమైనటువంటి సూక్ష్మజీవులకు హాని జరగదని, నానో ఎరువులు పిచి కారి చేయడం వలన పోషకాలు లభ్యత సమర్థవంతంగా ఉంటుందని సూచించారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాతో సమానం అని, నానో టెక్నాలజీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని దాన్ని మొదటిసారిగా మన ఇఫ్కో సంస్థ యేసయ్య రంగంలో ఉపయోగించిందని తెలిపారు.నేల ఆరోగ్యంగా ఉంటేనే మానవాళి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింత కుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శనివారం పోలాల అమవాస్య సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. గోమాత పూజలో భాగంగా గోమాతను పూజించి ఆలయము చుట్టు పదక్షిణలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, లత, అడెపు శ్రీనివాస్, కడకుంట్ల శ్రీపాల్, అర్చకులు, చిలుకముక్కు నాగరాజు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి

**- డీఆర్డీఓ రఘువరన్**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో సెర్ప్ శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో శ్రీ ధరణి వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం 6వ వార్షిక మహాసభ సమావేశం శనివారం ఏర్పాటు చేయగా. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రఘువరన్,రైతు ఉత్పత్తి దారుల పాలకవర్గం సభ్యులు,దుర్గ మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, ఎపియం ఫామ్ హుస్సేన్, మేనేజర్ శ్రీధర్,ఎపియం మల్లేశం,సీసీలు విరాకుమార్, మంగ,స్వరూప పాల్గొన్నారు.రైతు ఉత్పత్తిదారులు సభ్యులు పాల్గొన్నారు. డిఆర్డీఓ మాట్లాడుతూ చిన్న సన్న కారు మహిళా రైతులతో రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం చేయాలి, పంటలకు గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలి అని దళరులను ఆశ్రయించవద్దు అని సూచించారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ తరపున శనివారం రోజు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకాబడిన వడ్డేపల్లి శ్రీనివాస్‌ని పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, మాజీ అధ్యక్షులు చిరుమళ్ళ ధనంజయ్‌లు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి, బీజేవైఎం నాయకులు చెట్పెల్లి ఓం ప్రకాష్, ఉరుమళ్ళ బ్రహ్మం, కంఠం ఉదయ్, గుగ్గిళ్ళ అశోక్, దమ్మ సంతోష్, తోట నరేష్, మండల నాయకులు పంచిరి విజయ్, తోటలింగారెడ్డి, తునికి భాస్కర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోగి మృతి

**- వైద్యుల నిర్లక్ష్యంతోనే అని బంధువుల ఆరోపణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు వైపు గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రాయికల్ మండల కేంద్రానికి చెందిన బైరీ లక్ష్మణ్ (55) శనివారం మృతి చెందాడు. మృతుడు గుండెకు సంబంధంచిన వ్యాదితో బాధపడుతూ ఈ నెల 18న ఆసుపత్రిలో చేరాడు. ఆరోగ్యశ్రీ ద్వారా గుండెకు సంబందించిన శస్త్ర చికిత్స కోసం అప్లై చేసుకున్నాడు. ఈ నెల 21న ఆరోగ్యశ్రీ అప్రూవ్ అయ్యింది. శనివారం ఉదయం శస్త్ర చికిత్స కోసం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్లిన కొద్ది సమయానికి లక్ష్మణ్ మృతి చెందాడు. అయితే వైద్యుల నిర్లక్ష్యంతో ఆపరేషన్ వికటించి లక్ష్మణ్ మృతి చెందాడని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళ నకు దిగారు. సంఘటనా స్థలానికి టౌన్ సిఐ కరుణాకర్ చేరుకుని బంధువులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 24 ఆగస్టు 2025




# రైతులు అధైర్య పడవద్దు

## - జిల్లాలో యూరియా కొరత లేదు - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య- సుల్తానాబాద్**

పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు అధైర్య పడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే. విజయరమణా రావు మాట్లాడుతూ వర్షాకాలం పంటలకు సరిపడా యూరియాను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని, సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండోల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్డిఏలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకా



రంతో 21 వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియాను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎంపీలు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డి దామోదర్ రావు,అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు,, ఉస్తేం గణేష్, అమీర్ శెట్టి రాజలింగం, పన్నాల రాములు, అమీరి శెట్టి తిరుపతి, ముత్యాల రవీందర్, పళ్ళ సురేష్, కల్లెపెల్లి జానీ, గాదాసు రవి, బండ గోపాల్, దున్నపోతుల రాజయ్య,మమ్మద్ రఫీక్, చింతల రాజు, మధు, దొరికొండ ప్రభాకర్, బండారి రమేష్, అమీనోద్దీన్, ఆరేపల్లి కిరణ్, సముద్రాల విష్ణు, మేడి శ్రీనివాస్ గౌడ్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద ఫీజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న కళాశాలలకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో కళాశాలల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని సూచిస్తున్నారని తెలిపారు. దీంతో పేద మధ్యతరగతి విద్యార్థులు డబ్బులు చెల్లించలేక ఆందోళన చెందుతున్నారని



అన్నారు. విద్యా రంగానికి నిధులను కేటాయించకుండా తమ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాన్ని నిర్మించాలని, ఎస్సీ కాలేజ్ హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడనాడాలని లేనిపక్షంలో తమ ఆందోళనలను తీవ్ర రూపం దాలుస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజులు నిమ్మరసం అందించి దీక్షను విరమింపచేశారు. ఈ దీక్ష కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి. జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సిపెల్లి రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం మద్దతు ప్రకటించారు. ఈ దీక్షలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్నకొండ ఆదిత్య, నాయకులు అభి రాజశేఖర్, ఐశ్వర్య,అక్షయ,శిరీష,అక్షిత,సాత్విక పాల్గొన్నారు.

## 26న విదేశాల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విదేశాల్లో ఉపాధి అవకాశాలపై ఈ నెల 26న జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తికాంత్ శనివారం తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOM-COM) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్‌లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీలో ఎలక్ట్రిషియన్ (32.76-34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్‌లో కన్స్ట్రక్షన్ వర్కర్: (19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ-ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ (6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్-హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసక్తి గల వారు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం.231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్‌కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి విచ్చేసిన ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య ని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్నీ మరింత అభివృద్ధి చేసి, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు



ఏర్పాటు చేసి జిల్లాలోనే మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంక రాజు, సదా రెడ్డి, కనకయ్య, చంద్రమౌళి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి ఈనెల 29న ఉదయం 11 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్‌తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఆధార్ అప్డేట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో పూర్ణచందర్ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణచందర్ రావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆధార్ అప్డేట్ కార్యక్రమా న్ని కొనసాగించామని అదే విధంగా ఈ నెల 25, 26 రెండు రోజుల్లో ఆధార్ అప్డేట్ కేంద్రం పనిచేస్తుందన్నారు. మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో నమోదు కానీ, అయినా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి పెద్దపల్లి లైన్స్ క్లబ్ చేయూత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన గజ్జల సది కుటుంబానికి పెద్దపల్లి లైన్స్ క్లబ్ సభ్యులు రూ.3500/-తో పాటు బియ్యాన్ని సది తల్లి గజ్జల రామక్కకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సది ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సది ఆస్పత్రి ఖర్చు చాలావరకు కాగా ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి చూసి లైన్స్ క్లబ్ వారు పెద్దకర్మ రోజు రూ.3500/-, నిత్యావసర సరుకులు సభ్యులు ఇవ్వగా లయన్ జక్కుల సాయిలు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షుడు లయన్ బోడకుంట రామకృష్ణ, సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ కళాశికం మహేందర్ రావు, జెడ్ సి లయన్ వేల్పుల రమేష్, లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, దుబాయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్య-సుల్తానాబాద్**



పట్టణంలోని శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సంబరాలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. నర్సయ్య పల్లి గ్రామంలోని విజయ ఏసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రెషర్స్ డే వేడుకలుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది. శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ విద్యార్థులు సాధించిన మార్కులు తెలియజేయగ టాపర్లకు డాక్టర్ రేకులపల్లి విజయ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు డిజే పాటలతో నృత్యాలు చేసి కేరింతలతో సందడి చేసారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్,అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో

# అమ్మవారికి 108 నైవేద్యాలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణ శుక్రవారం మహిళలకు పవిత్రమైన రోజు మహిళలు 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసంచివరి శుక్రవారం ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం చేసినట్లు వారు తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం లక్ష్మీదేవి ఇష్టమైన మాసంలో ప్రతిరోజు ఉదయం,సాయంత్రం దీపారా ధన చేయడం దీర్ఘ సుమంగళి ప్రాప్తం,అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు.తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి,నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు,పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమేనని,అందుకే దీన్ని శుభప్రదమైన మాసంగా భావిస్తారన్నారు.ఈ శ్రావణ మాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని వివరించారు.శ్రావణ సోమవారం,శ్రావణ మంగళవారం,శ్రావణ శుక్రవారం,శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని, ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలిస్తాయని భక్తుల నమ్మకమని తెలిపారు. శ్రావణ మాసంలోనే వ్రతాలు,నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారన్నారు.ఈ మాసం ఆధ్యాత్మిక మాసం అని అంటారని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసమని, మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయని,ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్,కోశాధికారి అదువాల ప్రభాకర్, గజ్జల శంకర్,గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్,కార్తీక్,అర్చకులు శివ,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఆకట్టుకున్న న్యూట్రిషన్ ఎక్స్‌పో

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ఎక్స్‌పోను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పౌష్టికాహారం పిల్లల ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఎంతో అవసరం. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను అలవర్చుకోవాలి. కాలుష్య ఆహారపు అలవాట్ల కారణంగా అనేక రోగాలు వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుని దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలి" అని సూచించారు.ప్రాంగణంలో వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలతో ఆకర్షణీయంగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు కార్బోహైడ్రేట్స్ సైకిల్, పవర్ఫుల్ ప్రోటీన్స్, విక్టోరియస్ విటమిన్స్, ఫుడ్ పిరమిడ్, ఆర్గానిక్ ఫామ్, ఒబెసిటీ సెంటర్ వంటి మోడల్స్‌ను ప్రదర్శించి సందర్శకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాలని సూచించారు.



### వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల రక్తదానం

**01 సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ బ్రహ్మాకుమారిస్ సోషల్ సర్వీసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వారి అభ్యర్థన మేరకు కళాశాలకు చెందిన 7 గురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, ప్రతి యువకుడు సంవత్సరంలో కనీసం ఒక్కసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగినటువంటి కార్యక్రమంలో వాలంటీర్స్‌ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, బి మహేశ్,ఏసిఓ బండి సంపత్ కుమార్ ఏవో బండి శ్రవణ్ కుమార్ అధ్యాపకులు అభినందించారు.

### మల్యాలలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మండల కేంద్రం అంగడి బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ల ను శనివారం చొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి,ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి, లక్ష్మణా చారి, ముత్యాల రామలింగారెడ్డి, తోట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, ముత్యాల నరసింహారెడ్డి, గడికొప్పుల రమేష్, దూడం రామాంజనేయులు, కటకం వినయ్, నులుగొండ సురేష్, పృధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్‌లో యూత్ కాంగ్రెస్ నిరాహార దీక్ష ప్రారంభం

**- సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరు నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**




యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు వుమ్మెంతుల శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఓట్ చర్ మోడీ హటావో – దేశ్ కి బచావో" నినాదంతో గీతా భవన్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరు నరేందర్ రెడ్డి ప్రారంభించి సంఘీభావం తెలిపారు. అలాగే ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బోయిన కృష్ణబాబు, కిమ్ ఫహద్, సయ్యద్ సజాద్, పొన్నం మధు, తాళ్లపల్లి శ్రీకాంత్, ఎండి అజీమ్, ఎల్కపెల్లి సిద్దార్థ, పురుషోత్తం, వడ్డేపల్లి విష్ణువర్ధన్, ఉమ్మెత్తలా ఆశీష్ రెడ్డి, దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, వినీత్, సూరం సాయి, మహిళా నాయకురాలు రాజేశ్వరి అనూష తదితరులు పాల్గొన్నారు.

### డ్యూటీలో ఉన్న పోలీసులపై దాడి

**- ముగ్గురిపై కేసు**

**సూర్య కరీంనగర్**

ఆరెపల్లి దర్గా టర్నింగ్ వద్ద మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించిన ముగ్గురు వ్యక్తులు రాకేష్, అచ్యుత్, ప్రవీణ్ బ్లూ కోల్ట్ సిబ్బందిని దాడి చేసి, విధులకు ఆటంకం కలిగించారు. ట్యాబ్ గుంజుకున్నారు.సిబ్బంది ఫిర్యాదుతో కరీంనగర్ రూరల్ పోలీస్ కేసు నమోదు చేసింది. విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు, అవసరమైతే రౌడీ షీట్లు తెరుస్తామని రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

### తిమ్మాపూర్ జూనియర్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కార్యక్రమం చేపట్టారు.విద్యార్థులు, ఉపాధ్యాయులకు బ్యాంక్ OTP, ఆధార్, ఖాతా వివరాలు ఇతరులతో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, ఫిషింగ్, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలను గుర్తించే మార్గాలపై వివరించారు. సుమారు 500 మంది పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం కోసం 87126 65866 నంబర్‌కు సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

### జిల్లా కార్యవర్గ సభ్యునికి ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



టియుడబ్ల్యూజే ఐజేయు జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు.బాశెట్టిహరీష్ ను మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, జగిత్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దోమకొండ రమేశ్, ముద్దం ప్రశాంత్,దురిశెట్టి దినేశ్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,మజ్జు,శ్యామ్, చిరంజీవి అన్వర్, శీను తదితరులు పాల్గొన్నారు.

### అచీవర్స్ పాఠశాలలో కోలాహాలంగా కృష్ణాష్టమి ముగింపు వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థుల వేషధారణలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. తల్లిదండ్రుల చిత్రలేఖనం,పాటరీ పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేసినటువంటి దాండియా ఆటలు ఎంతో ఉర్రూతలూగించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, పాఠశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

### కాశ్మీర్ గడ్డ రైతు బజార్ పనులు వేగవంతం చేయాలి

**- మాజీ మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



కాశ్మీర్ గడ్డ రైతు బజార్ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తేవాలని బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కాంట్రాక్ట్ ఏజెన్సీకి ఆదేశించారు.శనివారం మార్కెట్‌ను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, "10 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు ఆలస్యం అవుతున్నాయి. ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలి. డిజైన్ మ్యాప్ ప్రకారం అన్ని వసతులు, మహిళా–పురుషులకు వేర్వేరు మరుగుదొడ్లు, స్త్రీ–వ్యాపారుల కోసం సౌకర్యాలు కల్పించాలి. సెల్లార్‌లో వరదనీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్ తుల శ్రీదేవి చంద్రమౌళి, ఏజెన్సీ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకే మట్టి విగ్రహాలు

## - జిల్లా కలెక్టర్ పమెల సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి విగ్రహాలు పూజించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. యువ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజిద్దాం! పర్యావరణాన్ని కాపాడుదాం!! అనే మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన పోస్టర్ ను శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలసత్పతి మాట్లాడుతూ ఇంటింటా మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలాం మాట్లాడుతూ రసాయనలతో తయారుచేసే రంగురంగుల వినాయకులతో పర్యావరణం ముప్పు పొంచి ఉన్నదని అన్నారు. పిఒపి తో తయారైన వాటిని ఆదరిస్తే జీవరాశి మనుగడకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జక్కని సాయిరాం, మేము సైతం యువ సేన ఫౌండేషన్ చైర్మన్ చకిలం స్వప్న, గొట్టేముక్కుల సుష్మిత రెడ్డి, న్యాయవాది ధీరజ్ స్వచ్ఛంద సంస్థసభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాల

# తెలుగు, కామర్స్, వృక్ష శాస్త్ర విభాగాలకు పరిశోధన కేంద్రాలుగా గుర్తింపు

**సూర్య కొత్తపల్లి**



స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలలోని తెలుగు కామర్స్, వృక్ష శాస్త్ర విభాగాలను పరిశోధన కేంద్రాలుగా గుర్తిస్తూ శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాటాడుతూ ఇటీవలే శాతవాహన యూనివర్సిటీ తనిఖీ బృందం ఈ మూడు విభాగాలలోని ప్రయోగశాలలు కంప్యూటర్ ల్యాబ్లు గ్రంథాలయాలను మరియు అధ్యాపకుల పరిశోధన పత్రాలను, రచించిన గ్రంథాలను తనిఖీ చేసి సంతృప్తి చెంది పరిశోధన కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ అనుబంధంగా ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలుగు, కామర్స్, వృక్షశాస్త్ర విభాగాలలోని అర్హత గల అధ్యాపకుల నుండి పరిశోధన పర్యవేక్షకుల గుర్తింపు కొరకు సెప్టెంబర్ 5వ తేదీ లోపల పూర్తిచేసిన దరఖాస్తులను నేరుగా శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ కార్యాలయంలో సమర్పించాలని యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య జాస్తి రవికుమార్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ ఆచార్య రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి సురేందర్ రెడ్డి, కళాశాల పరిశోధన కమిటీ సమన్వయకర్త డాక్టర్ మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యూ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ తనిఖీ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నితిన్ పాఠక్, టి రాజయ్య, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, పరిశోధన కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ హర్ప్రీత్ కౌర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, డాక్టర్ టి శ్రీనివాస్, డాక్టర్ బి సతీష్ కుమార్, డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, డాక్టర్ ఆర్ స్వరూప రాణి, డాక్టర్ కె రాజేష్, డాక్టర్ రాజేశం, డాక్టర్ బూర్ల నరేష్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ ఏ సోమ నరసయ్య, డాక్టర్ కే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న కేంద్రమంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ

## - మానకొండూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు

**సూర్య - మానకొండూర్**



మానకొండూరు నియోజకవర్గ పదవతరగతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా సైకిళ్లను అందించడానికి శ్రీకారం చుట్టారు. మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లును శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఏర్పాట్ల పనులను సైకిళ్ల పంపిణీ స్థల వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఆ ప్రోగ్రాం లో భాగంగానే మానకొండూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఈనెల 26 మంగళవారం అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి ,దండు కోమురన్న, మానకొండూరు మండల బిజెపి అధ్యక్షులు కంది రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## CEIR టెక్నాలజీతో పోయిన ఫోన్ రికవరీ

**సూర్య కరీంనగర్**



తీగలగుట్టపల్లి నివాసి బుక్క హరీష్ ఆగస్టు 5న విద్యా రణ్యపురిలో తన ఫోన్ను పోగొట్టుకున్నాడు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు CEIR టెక్నాలజీ సహాయంతో గోదావరిఖనిలో ఫోన్ను గుర్తించి రికవరీ చేశారు. శనివారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఫోన్ను యజమాని హరీష్కు అందజేశారు. ఫోన్ ట్రేసింగ్లో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

## భవన నిర్మాణం కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా డప్పు తిరుపతి ఎన్నిక

**సూర్య తిమ్మాపూర్**



మొగిలి పాలెం గ్రామంలో నూతన భవన నిర్మాణ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎనగందుల కుమారస్వామి,మాజీ అధ్యక్షుడు గుర్రం పరశరాములు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా డప్పు తిరుపతి, ఉపాధ్యక్షులుగా గుర్రం రాజయ్య,ప్రధాన కార్యదర్శిగా సముద్రాల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా గుర్రం పరశరాములు,గుర్రం సదానందం,ఎనగందుల రవీందర్, యాసరవేణి కొముర య్య, అందె సంపత్,దయ్యాల సమ్మయ్య,బుర్ర రవీందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి
- గృహ నిర్మాణ సంస్థ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ పథకం అమలుపై కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నూరు శాతం పూర్తి చేయాలని,గృహప్రవేశాలకు సిద్ధం చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో 3499 ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, తుది దశకు చేరేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని అన్నారు. మార్కౌట్ పూర్తయిన ఇల్లు ప్రారంభించేలా చూడాలన్నారు. పద్మ నగర్, హుజురాబాద్, జమ్మికుంటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇక్కడ మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలం లేకుండా ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, డి.ఈ శ్రీకాంత్, ఏ.ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

**సూర్య జమ్మికుంట**



రానున్న పండుగలు ప్రజలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మికుంట సిఐ రామకృష్ణ సూచించారు. జమ్మికుంట పట్టణ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలు రానున్న వినాయక చవితి దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గాంధీ చౌరస్తా నుండి వీధుల వెంబడి తిరుగుతూ పోలీస్ కవాతు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ నవరాత్రుల ఉత్సవాలలో పట్టణ ప్రజలు చాలా సంతోషంగా ఎలాంటి అల్లర్లు జరుగకుండా శాంతి యుతముగా జరుపు కోవాలని సూచించారు. వీరికి పలువురు కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ సన్మానం జరిపారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చిన్న కృష్ణులు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాంప్రదాయ నృత్యాలు, పాటలు, కృష్ణలీలలకు సంబంధించిన చిత్ర ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉట్టి పోటీలు, నాటికలు సందడిని పెంచాయి. విజే తలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 8158 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**

పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఫీజు దీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు" అన్నారు. జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, "శాతవాహన యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి, విద్యాశాఖ మంత్రిని నియమించాలి" అని డిమాండ్ చేశారు.దీక్షలో జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, సహాయ కార్యదర్శులు దుర్గం బోగేష్, గట్టు ఆకాష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.360 కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిడక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## - విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి - గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, పండుగ నేపథ్యంలో కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ మున్సిపల్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో జిల్లాలో పట్టణాలలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్, శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను, బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాల ప్రాంతాల దగ్గర సాని స్టేషన్ ఏర్పాటు చేస్తాం. ఈ సమావేశంలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు మధుసూదన్ జివాకర్ రెడ్డ శ్రీనివాస్ డీఎస్పీ రఘు చందర్, జిల్లా అధికారులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రైతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రేమ లేదు

## - ఎరువులు అందుబాటులో లేక రైతుల ఇబ్బందులు - దిక్కుతోచని స్థితిలో జిల్లా రైతాంగం

## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య మెట్పల్లి**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో జిల్లా అన్నదాతలకు యూరియా కష్టాలు ఎదురవుతున్నాయని, రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలకు రైతులపై ప్రేమ లేదని. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సమయానికి యూరియా అందక పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని, ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదని పేర్కొన్నారు. యూరియా కోసం అన్ని పనులు వదిలేసి క్యూలో నిలబడాల్సి వస్తుందని, అయినప్పటికీ యూరియా అందడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించే రైతులు తమ పంట పొలాలను రక్షించుకునేందుకు సకాలంలో యూరియా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు సరిపడంతా యూరియాను ఆయా కేంద్రాల వారిగా అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా గతంలో ఎన్నడు లేని విధంగా జిల్లాల్లో యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, నెలవారీ కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి ఎరువుల సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ హయంలో పదేళ్ల పాటు రైతుల పక్షపాతిగా తమ నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్నదాతల కోసం అనేక సంస్కరణలు తెచ్చినట్లు గుర్తు చేశారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని గుర్తు చేశారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి ఇబ్బందులు లేకుండా చూసుకుందామన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వాల హాయంలో రైతులు ఎరువులు, విత్తనాలు పొందడానికి నానా ఇబ్బందులు పడుతుండడం తమను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నట్లు అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాలపై రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నిరాశతోనే ఉన్నారన్నారు. రైతులు, ప్రజలు ఆశించిన అంత మేరకు పాలన జరగకపోవడం దురదృష్టకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే పలుచోట్ల ఆయా పంటలు దెబ్బతింటున్నాయని, యూరియా కూడా సరైన సమయానికి అందకపోతే అన్నదాతల ఆవేదన మరింతగా పెరుగుతుందని వారి బాధను అర్థం చేసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 13న జరిగబోయే లోక్ అదాలత్‌లో రాజీ కేసుల పరిష్కారాన్ని కోరిన పోలీస్ కమిషనర్

## - ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జితో వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్.శివకుమార్‌ను శుక్రవారం నాడు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న రాజీపడే కేసులను కోర్టుల వారీగా పరిష్కరించాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జడ్జి ఎస్. శివకుమార్‌ను కోరారు. లోక్ అదాలత్ సన్నద్ధతలో భాగంగా, ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉండి, రాజీపడే కేసుల వివరాలను చర్చిం చారు. కక్షిదారులు, ఫిర్యాదుదారులు రాజీపడే కేసులను రానున్న లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని కోరారు. సైబర్ నేరాల్లో ఖాతాల్లో నిలిపివే యబడిన మొత్తాన్ని బాధితులకు రిఫండ్ చేసే అంశాన్ని లోక్ అదాలత్ సమయంలో మాత్రమే కాకుండా రెగ్యులర్‌గా అందించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. పెండింగ్‌లో గల కేసులకు సీసీ నెంబర్‌లు లేని కేసుల కు సీసీ నెంబర్‌లు కేటాయించాలని కోరారు. సాక్ష్యులను వర్చ్యువల్ గా ప్రవేశపెట్టే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో ఎలుకల కలకలం

**సూర్య, హుజురాబాద్/శంకరపట్నం**



కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినీలను ఎలుకలు కరిచింది వాస్తవమే అని, విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యము చేయించినట్లు తన పరిశీలనలో వెల్లడైనట్లు మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం కస్తూరిబా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలను శుక్రవారం తెల్లవారుజామున ఎలుకలు కరిచింది. కాగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి భయం లేదని, ఎలుకల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రభాకర్, మండల పరిషత్ సూపరిండెంట్ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఓ మాధవి, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక, అంగన్వాడీ చిన్నారులకు ఆటల పోటీలు

**సూర్య కరీంనగర్**



జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, అంగన్వాడి చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించారు.అంగన్వాడి చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రన్నింగ్ పోటీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు.రన్నింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సిడిపిఓ సబిత, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డిఫెన్స్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య కొత్తపల్లి**

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న డిఫెన్స్ అకాడమీలపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సూపర్ఇండెంట్ కి వినతి పత్రం సామాజిక సేవకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పలు డిఫెన్స్ కళాశాలలు నిర్వహిస్తున్నారని వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, వంశీ పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడి మృతి

**- అక్రమ ఇసుక తరలిస్తుండగా ఘటన - స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన**

**- ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు**



**సూర్య మెట్‌పల్లి**

ఇసుక ట్రాక్టర్ పై నుండి పడి యువకుడు మృతి చెందిన ఘటన మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఆత్మకూరు గ్రామం నుంచి బండలింగపూర్ గ్రామానికి ఇసుకను ట్రాక్టర్ లో అక్రమంగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ పై కూర్చున్న నర్ర శేఖర్(27) అనే యువకుడు ప్రమాదవ శాత్తు కిందపడిపోయాడు. అతనిపై నుండి ట్రాక్టర్ వెనక టైరు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి ఒక కుమార్తె ఉండగా భార్య గర్భవతి కావడం తో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు శనివారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ కు తరలివచ్చి ఆందోళన



చేపట్టారు న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ యజమాని, ట్రాక్టర్ డ్రైవర్ పై పిర్యాదు చేశారు.

**- ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు**

ఈ సంఘటనలో ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై వివరాలు వెల్లడించారు. మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని బండ శ్రీనివాస్ ఆదేశాలతో ట్రాక్టర్ డ్రైవర్ దాండ్ల రవి, మృతుడు నర్రా శేఖర్‌లు ఎటువంటి అనుమతి లేకుండా ఆత్మకూరు గ్రామం నుండి శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను బండలింగాపూర్ గ్రామానికి తరలిస్తున్న క్రమంలో డ్రైవర్ రవి అజాగ్రత్తగా అతివేగంగా ట్రాక్టర్ నడపడంతో జగ్గాసాగర్ ఎక్స్ రోడ్ వద్ద స్పీడ్ బ్రేకర్ అడ్డు రావడంతో ఒక్కసారిగా బ్రేక్ వేయగా ట్రాక్టర్ పై ఉన్న శేఖర్ ట్రాక్టర్ టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ దాండ్ల రవి, యజమాని బండ శ్రీనివాస్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పంజాల శ్రీనివాస్

**- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అందె స్వామి, పోనగంటి కేదారి ఏకగ్రీవ ఎన్నిక**

**సూర్య కరీంనగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల గాజుల రామవరంలో ఈనెల 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు జరిగినవి. ఈ మహాసభల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాసులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చిగురమామిడి, తిమ్మాపూర్ మండలాలకు చెందిన అందె స్వామి, పొనగంటి కేదారిలను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పంజాల శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, అఖిల భారత యువజన సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు నిర్వహించి విద్యార్థి యువజన సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కరీంనగర్ నగర పార్టీ కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ మే నెలలో జరిగిన జిల్లా మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారని గత మూడు రోజులుగా జరిగిన రాష్ట్ర మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువై, పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి సూచించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రామక్రిష్ణకాలనీ లో గ్రామస్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ సెల్ ఫోన్ లకు అతుక్కుపోయి సమయం వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడ ను ప్రారంభించారు. నిర్వాహకులు రే వెల్లి రవి, భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కళ్లెం అజయ్, కిన్నెర శ్రీనివాస్ లను అభినందించారు. గ్రామపంచాయితీ లో జాతీయ జెండా ఎగురవేసివేడుకల్లో పాల్గొన్నారు. గ్రామం లోని శివారు ప్రాంతంలో సీపెల్లి మద్విరాజ్ నిర్వహిస్తున్న గోశాలను సందర్శించి, అక్కడ నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కాళికామాత అమ్మవారిని దర్శించుకున్న వెలిచాల

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని కిసాన్ నగర్‌లో కాళికామాత అమ్మవారిని శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వెలిచాల రాజేందర్ రావు, కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు చేశారు. రాజేందర్ రావుకు అర్చకులు తీర్థప్రసా దాలు అందజేసి సత్కరించారు. కాళికామాత అమ్మవారి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజేందర్రావు హామీ ఇచ్చారు. అదే విధంగా కాళికామాత అమ్మవారి అనుగ్రహం కరీంనగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలనీ, కరీంనగర్ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించేలా అమ్మ వారు చల్లగా చూడాలని రాజేందర్ రావు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాస్, నేతి కుంట యాదయ్య, తాండ్ర శం కర్, కళ్లేపల్లి బాలరాజు, అనంతుల రమేష్ పటేల్, రొళ్ల సతీష్ పలువురు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో భాజపాదే విజయం

**- బిజెపి ద్వారానే సుస్థిర పాలన సాధ్యం**

**- 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**సూర్య - మానకొండూర్**



రాబోయే స్థానిక ఎన్నికల్లో భాజాపదే విజయం అని ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి అధ్యక్షతన బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విస్మరించిందని అన్నారు. 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రజలందరూ బిజెపి వైపే ఉన్నారని, స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయ ఢంఖా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, నాయకులు బోంగోని శ్రీనివాస్ గౌడ్, రాపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నగునూర్‌లో ఈ రోజు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మన గణపతి మట్టి గణపతే" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను పాఠశాల ఇంచార్జ్ హెచ్ ఎం తిరుపతిరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి వాటిని నీటి లో నిమర్జనం చేసినప్పుడు జరిగేటువంటి అనర్థాలను విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అని, అందుకోసం మనమందరం కూడా మట్టితో తయారు చేసిన విగ్రహాలని పూజించాలని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ మాట్లాడుతూ మా సంస్థ పక్షాన వినాయక చవితి పండుగ రోజు 200 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని భక్తులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ఇంచార్జి హెచ్ ఎం తిరుపతి రావు, మదన్, మల్లేశం, అదయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జి ఇంటర్నెషనల్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలి

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

**సూర్య కొత్తపల్లి**



సెయింట్ జార్జి ఇంటర్నెషనల్ స్కూల్ నిర్మాణ అనుమతులు పారాడైస్ స్కూల్ నిర్మాణం అనుమతులు పరిశీలిన చేయాలి. స్కూల్‌కు అనుమతులు కూడా లేవు. సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యం కబ్జా చేసి రహదారి కోసం తీసిన కాందాకాన్ని పూడ్చినా సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యం. సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. దేవాదయాల భూములు ప్రభుత్వ కుంట శిఖం భూమినీ కబ్జాచేసి రహదారి ఏర్పాటు చేయడాన్ని కొత్తపల్లి రెవిన్యూ అధికారులు గుర్తించి రహదారికి కాంతుకలు తీసి మునివేస్తే సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యం మాత్రం అధికారులను దిక్కరించి కందకాన్ని పూడ్చివేయడం దుర్మార్గమని అన్నారు. ఆయన వెంట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## కూరగాయల పంటలకు దీర్ఘకాలిక రక్షణతో కామలస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




పంట సాగు చేసే రైతులు తరచూ ఎదుర్కొనే సమస్యలలో కీటకాల దాడి ప్రధానమైనది. ముఖ్యంగా ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలు పంటను పూర్తిగా పాడుచేసే పరిస్థితి తలెత్తుతుంది. ఇలాంటి సమస్యల పరిష్కారానికి బేయర్ కంపెనీ తాజాగా 'కామలస్' అనే కొత్త ఇన్సెక్టిసైడ్‌ను విడుదల చేసింది. ఈ మందు ప్రత్యేకత ఏమిటంటే, ఇది మొక్కను వేర్ల నుంచి ఆకుల వరకు రక్షణ కలిగిస్తుంది. దీర్ఘకాలిక రక్షణతో రైతులు పదే పదే స్ప్రే చేయాల్సిన అవసరం ఉండదు. చిన్న రైతులు తరచూ ఎదుర్కొనే సమస్యలలో ఖర్చులు ఎక్కువ కావడం ఒకటి. ఒక పంటలోనే అనేకసార్లు మందులు వేయాల్సి రావడం వలన ఉత్పత్తి ఖర్చు పెరుగుతుంది. దీంతో వచ్చే లాభం తగ్గిపోతుంది. కామలస్ వాడడం వలన ఖర్చులు తగ్గడమే కాకుండా, పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని బేయర్ ప్రతినిధులు పేర్కొన్నారు. రైతులు పంట ప్రారంభ దశల నుంచే దీన్ని వాడితే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని కంపెనీ తెలిపింది. పంటల్లో కీటకాలను సమర్థంగా నియంత్రించడం వలన రైతులకు మంచి ఆదాయం వస్తుందని, దేశంలో పోషకాహార అవసరాలను తీర్చడంలో కూడా ఇది తోడ్పడుతుందని బేయర్ వెల్లడించింది.

## కవ్వంపెల్లిని పరామర్శించిన హుజూరాబాద్ నియోజకవర్గం నాయకులు

**సూర్య ఇల్లందకుంట**



మానకొండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. కవ్వంపెల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ,జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, హుజూరాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, హుజూరాబాద్ ఏఎంసి డైరెక్టర్ పానుగంటి కిరణ్ రెడ్డిలు పరామర్శించారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**- యూరియా సరఫరా లో ప్రభుత్వం మత్తు నిద్ర**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలోశనివారం ధర్న నిర్వహించి కొద్దిసేపు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మారుమోగిన చిగురు మామిడి బస్టాండ్ ఆవరణ, ఈ నేపథ్యంలో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి దీనితో పోలీసులు ధర్న కార్యక్రమానికి చేరుకొని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను ధర్న నుండి లాక్కెళ్ళే ప్రయత్నం చేశారు. బొమ్మనపల్లి మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ బస్సు ముందర పడుకొని నిరసన వ్యక్తం చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఆందోళనకు దిగారు ఎస్సై సాయి కృష్ణ తన సిబ్బందితో ధర్నాలు విచ్ఛిన్నం చేసి కార్యకర్తలను పోలీస్ స్టేషన్కు తరలించారు. అంతకు ముందే ఈ ధర్నను ఉద్దేశించి మామిడి అంజయ్య కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయటంలో నాటికీ పరిమాణంతో వ్యవహరిస్తుందని చెప్పారు. వీరికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా అదే విధంగా



వ్యవహరించడం జరుగుతుందని చెప్పారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో విఫలం చెందాయని అన్నారు. రైతులు సకాలంలో యూరియా పంటలకు వేయకుంటే దిగుబడి రాక అప్పుల పాలు ఏర్పడతాయని చెప్పారు. తెలవారకముందే రైతులు యూరియా కోసం లైన్ కట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి బీ ఆర్ ఎస్ పదేళ్ల కాలంలో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదని చెప్పారు. సరిపడా యూరియా రైతులకు అందించని నేపథ్యంలో భారీ ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల ,అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సర్వర్ పాషా, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల వెంకటేశం, మాజీ ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్యాం కూర సంపత్ రెడ్డి, గిట్ల తిరుపతి రెడ్డి, పిల్లి వేణు, తోడేటి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతి రెడ్డి, నాయకులు శరవందరెడ్డి, మహంకాళి కొమురయ్య, దుస్సా గౌరీ శంకర్, మహేందర్ రెడ్డి, సారంగపాణి, సదానందం, సాగర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్గదర్శకుడైన సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ నివాళులు

**సూర్య కరీంనగర్**



భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు మార్గదర్శకుడైన, దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మృతి చెందడంతో, సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు అంకితం అయిన సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడిగా, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. రెండు సార్లు నల్గొండ ఎంపీగా గెలిచి, పేద, బడుగు వర్గాల కోసం కృషి చేశారు. జాతీయ స్థాయిలో చట్టసంస్కరణలు, సామాజిక ఆర్థిక అంశాలపై కీలకపాత్ర పోషించారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కమ్యూనిస్టు శ్రేణులు కృషి చేయాలి" అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, న్యాలపట్ల రాజు, బీర్ల పద్మ, బూడిద సదాశివ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి యుగేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, నాయకులు సంతోష్ చారి, కొమురయ్య, సత్యం, రమేష్, హేమంత్, మురళి, సాంబయ్య, సందీప్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తాండ్ర సదానందం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తాండ్ర సదా నందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గాజులరామారంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహించారు. చివరి రోజున రాష్ట్ర కౌన్సిల్ ను 152 మందితో ఎన్నుకున్నారు. పెద్దపెల్లి కి చెందిన తాండ్ర సదానందంను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సదానందం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అవార్డుల వీరేశానికి ఘన సన్మానం

**సూర్య ఓదెల**



ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీని వృత్తిగా మలచుకుని, తనదైన శైలిలో ప్రకృతి అందాలను తన కెమెరా లో బంధించి చూపరులకు ఆనందాన్ని పంచుతూ ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నాడు. ఈ సందర్భంగా పోత్కపల్లి పద్మశాలి సంఘం వీరేశాన్ని ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇరుకుల్ల వీరేశంకి ఘన సన్మానం చేసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు దెబ్బట మల్లేశం మాట్లాడుతూ "ఫోటోగ్రఫీ కళలో అంతర్జాతీయ అవార్డులు పొంది మన ప్రాంతానికి ఇరుకుల్ల వీరేశం పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. ఆయన సాధించిన విజయాలు యువతకు ఆదర్శం" అని పేర్కొన్నారు. అవార్డు సాధించిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ "నా ప్రతిభను గుర్తించినందుకు, గౌరవించినందుకు సంఘానికి మిత్రులందరికీ కృతజ్ఞతలు. ఇకపై ఇంకా మెరుగైన కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున దేవస్థాన ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, డైరెక్టర్ కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, సంఘం అధ్యక్షులు డబ్బేట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే 68 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను శనివారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కిరణ్ మై, సిఆర్పీ మాదం రవిబాబు, ఉపాధ్యాయులు వి. తిరుపతి రెడ్డి, ఎం. బిక్షపతి, బి. భవాని, సహిదా సల్మా, సిహెచ్. సౌజన్య, యాసీన్ బేగం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమాదేవి, సురేష్ బాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శ్రీధర్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 31న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ యోగా పోటీలకు హుజురాబాద్ కు చెందిన చల్లూరి శ్రీధర్ ఎంపికయ్యారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగా ట్రైనర్ గా పని చేసే శ్రీధర్ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పి.ఆర్.పి చెల్లింపు పై నిరసనలు 11వ రోజు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 11వ రోజు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-అధికారుల సంఘం (సిఎంఓఏఐ) నాయకులు, సభ్యులు నిరసనలు వెల్లడించారు. సంస్థ వ్యాప్తంగా అధికారులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనలు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్, రాజగోపాల్, దీటి చంద్రమౌళి, చిలుక శ్రీనివాస్, మత్సగిరి నరేందర్, చిట్టా వెంకటరమణ శర్మ, మల్లేష్, బి.నరేష్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జిఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సివిల్ డీజిఎం ధనుంజయ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, ఐటీ మేనేజర్ అశ్విని, ఆర్జీ-1 డివిజన్ లో క్వాలిటీ జీఎం డి.బైద్య, అధికారులు చిలుక శ్రీనివాస్, ముప్పిడి రవీందర్ రెడ్డి, గుర్రం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పైలట్ గ్రామంలో సంక్షేమ పథకాలు అమలు చేయండి..

**- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో 100 శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయం లో ప్రభుత్వం వెంటనే స్పందించాలని శనివారం తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని వినతిపత్రం ద్వారా కోరారు.అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంచుకుంది. ఐతే పైలట్ గ్రామంగా ఎంపిక చేసినప్పటికి సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆరోపించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి మోసపూరిత హామీల తో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ హామీలను పైలట్ గ్రామం లో వెంటనే అమలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, రామిడి మహేందర్ రెడ్డి, జాడి రాజు,అన్నాడి రమణారెడ్డి,ఎండి తాజోద్దీన్, బోళ్ల శంకర్, సిద్ద శ్రీనివాస్, బుడిగె మహేష్, పబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి దేవదాయ శాఖ భూమి విషయంలో ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుపై ఏం చర్యలు తీసుకున్నారని తెలుసుకోవడానికి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన మాకు సమాధానం ఇవ్వకుండా దురుసుగా మాట్లాడుతూ వారు కోర్టు నుండి స్టే తీసుకువచ్చారు. అని మాట్లాడింది. సరే మాకు కోర్టు స్టే ఒక జిరాక్స్ కాఫీ ఈయమని మేము అడగగా మీకు ఇప్పుడు ఇవ్వం ఆర్డీవోకు ఇచ్చే ముందు ఇస్తామని చెప్పడం జరిగింది. సరే అని మేము బయటకెళ్ళినాము మళ్లీ వారి అటెండర్ తో పిలుసుకొని మీరు తాగి వచ్చినారా అంటూ మమ్ములను అడిగింది అంటే మేము మీకు ఎట్లా కనిపిస్తున్నాము తాగే వాళ్ళు లేక కనిపిస్తున్నామా అని మేము అనడం జరిగింది. తర్వాత మీరు పోలీసు వారిని పిలిపియ్యండి మమ్మల్ని చెకప్ చేయండి అని మేము అన్నాం. తర్వాత మా స్టాపు తాగినట్టుంది అని అన్నది. అంటే మీ స్టాఫ్ డ్యూటీలో ఉన్నప్పుడు ఎలా తాగుతారు అని దానిమీద మేము కూడా ప్రశ్నించడం జరిగింది. మెజిస్ట్రేట్ అయి ఉన్న తాసిల్దార్ తాగుడు విషయము మాట్లాడడం సరైన పద్ధతి కాదు. తహసీల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని జైంట్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయి కంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, నాయకులు సత్యనారాయణ చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు అవిభక్త కవలలు

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య జిగిత్యాల**

దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ బిజెపి బి ఆర్ ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో కేంద్రంలో అధికారాన్ని పంచుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. 2009లో బీజేపీని ఓడించడానికి మహా కూటమి పేరుతో కాంగ్రెస్,తెలుగుదేశం,బి ఆర్ ఎస్, కమ్యూనిస్టులు పొత్తుపెట్టున్న కాంగ్రెస్ పార్టీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గతంలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఒక గిరిజన ఆడబిడ్డకు మద్దతునిస్తే



కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలు కలిసి యశ్వంత్ సిన్హాను పోటీలో దింపి మద్దతు తెలిపి ఒక్కతాను ముక్కలు అని నిరూపించుకున్నాయని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో కాపాడితే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులో రక్షించేందుకు ప్రయత్నం చేస్తోందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమ్ముడు పోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు సంతల్లో పశువుల్లాగా అమ్ముడుపోతున్నారని అలాంటప్పుడు బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు రెండు ఎలా ఒక్కటి అవుతాయని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ రెండు పార్టీలు ఒకే భావ సారూప్యత కలిగిన పార్టీలని అవిభక్త కవలలు అని వాటి మధ్య విడదీయరాని సంబంధం ఉందని ఎద్దేవాచేశారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు బిజెపి నిలువెత్తు నిదర్శనమని అందుకు గతంలో ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిలు వారి వారి పార్టీలకు రాజీనామా చేశాకే బిజెపిలో చేర్చుకున్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తెగాలి అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు వరద రాము బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను అమలు చేయాలని పోస్ట్ కార్డు తో సందేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సెంటినరీకాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఎంపీ రాహుల్ గాంధీ కి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు సిరివెరి సుధాకర్, కమాన్పూర్ మండలం అధ్యక్షుడు దాసరి రామస్వామి, రామగిరి మండల అధ్యక్షుడు పరంకుశం శ్రీనివాసాచారి, మండల ఉపాధ్యక్షులు బూరు శంకర్ గౌడ్, చందుపట్ల ప్రతాపరెడ్డి, బొంకూరి పోచం, నాగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రైతులకు యూరియా కొరత తీర్చాలని బీజేపీ పార్టీ నాయకులు మండల కేంద్రంలో తహసిల్దార్ కు బిజెపి పార్టీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కొమ్ము రాంబాబు ,మండల అధ్యక్షులు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం వినతి పత్రం అందజేశారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని రైతులకు సరిపడా యూరియాను తెప్పించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల వ్యవసాయ శాఖ అధికారులతో నానో యూరియా వాడకం పైన మండలంలోని రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, అలాగే వ్యవసాయ శాఖ అధికారులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా చూడాలని కోరారు, ,ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడిపల్లి రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం మండల కార్యదర్శి మామిడిపల్లి రమేష్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు దుర్గం రమేష్, బీసీ మోర్చా ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్,సీనియర్ నాయకులు ఏలేటి భాస్కర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు గంధం నారాయణ, మండల ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు వడుకాపురం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద నివారణ కు ప్రత్యేక చర్యలు

**- బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలింపు**

**సూర్య, హుజురాబాద్**



గత కొంతకాలంగా హుజురాబాద్ పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల బెడదను అరికట్టడానికి హుజురాబాద్ మున్సిపాలిటి అధికారులు శనివారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో ప్రతి కుక్కలను పట్టుకోడానికి ఉత్తరప్రదేశ్ నుండి ప్రత్యేక శిక్షణ పొందిన బృందాలను పిలిపించారు. వారు శనివారం ఉదయం వలలతో వీధి కుక్కలను పట్టుకొని వాహనంలో ఎక్కించి అహల్య నగర్ లో ఉన్న యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. అందులో పనిచేసే వైద్య సిబ్బంది ప్రతి కుక్కకు స్టెరిలైజేషన్ (పునరుత్పత్తి నిలిపివేత) శస్త్రచికిత్స నిర్వహిస్తారు. దీనివల్ల వాటి సంతతి పెరగకుండా అడ్డుకట్ట వేయవచ్చు. శస్త్రచికిత్సతో పాటు, కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ ఇస్తారు. దీనివల్ల వీధి కుక్కలు ఎవరినైనా కరిచినా కూడా రేబిస్ వైరస్ వ్యాపించే ప్రమాదం ఉండదు. వ్యాక్సిన్, స్టెరిలైజేషన్ ప్రక్రియలు పూర్తయిన తర్వాత, ఆయా కుక్కలను వాటిని పట్టుకున్న ప్రదేశాల్లోనే తిరిగి వదిలిపెడుతున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం వల్ల కుక్కల సంఖ్య అదుపులో ఉండటమే కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మత్స్యశాఖ సమస్యలపై మంత్రి వాకిడి శ్రీహరిని కలిసిన జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి

**సూర్య మంథని**



హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ని పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్మ మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యలను వివరించారు. వాటిలో ముఖ్యంగా ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేపపిల్లలను పంపిణీ చేయాలని, అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం రూ. 123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని, ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్య కార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుందని మంత్రి తెలిపారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా జడ్జి రత్న పద్మావతి**

**సూర్య జిగిత్యాల**



సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ప్రజలు విస్తృతంగా పాల్గొని, తమ పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి రత్న పద్మావతి తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, పీపీలు, న్యాయవాదులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ నేషనల్ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్య లో కేసులను పరిష్కరించాలని కోరారు. రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్, సివిల్ కేసుల ను ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని అన్నారు. పోలీస్ అదికారులు తమ పోలీస్ స్టేషన్‌ల వారీగా తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. రాజీకీ వీలున్న క్రిమినల్ కేసుల్లోని కక్షిదారులు భవిష్యత్తులో ప్రశాంత జీవనం కోసం తమ కేసుల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. జిల్లా న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, సంబంధిత శాఖలు సమన్వయంతో ఈ మెగా లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మొదటి అదనపు జిల్లా జడ్జి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ,డిఎస్పిలు వెంకటరమణ,రఘుచందర్ ,రాములు ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, న్యాయవాదులు, పోలీస్ అదికారులు పాల్గొన్నారు.

## వల్భాపూర్‌లో ఆరోగ్య శిబిరం

**సూర్య, వీణవంక**




ఋతుపరమైన వ్యాధులను దృష్టిలో ఉంచుకొని వల్భాపూర్ గ్రామంలో ప్రివెంటివ్ హెల్త్ చెకప్, ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇంటింటికి జ్వర సర్వే చేపట్టడంతో పాటు ప్రజ లకు ఋతుపరమైన వ్యాధులను నివారించుకునే చర్యలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, వల్భా పూర్ పిహెచ్‌సి వీణవంక ఆధ్వర్యంలో నిర్వహించబడింది. శిబిరంలో పిడిఎంఓ డాక్టర్ రజనీకాంత్, ఏఎన్ఎమ్ పవిత్ర, ఆశా కార్యకర్తలు నిర్మల పాల్గొన్నారు.

## అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో కొత్త పేర్లు కలపడం జరిగాయని, 3 నెలల రేషన్ సన్న బియ్యం ప్రజలకు అందాయని ఆయన అన్నారు. అవగాహన లేమితో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే పొలిటికల్ టూరిస్ట్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఏం తెలుసు రేషన్ కార్డుల గురించి అని ఆయన అన్నారు. అవగాహన లేకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడదం మానుకోవాలని, ప్రజలకు మంచి చేసే పనులు గురించి ఆలోచించాలని ఆయన హితవు చెప్పారు.

## ఏబివిపి హుజురాబాద్ నూతన కమిటి ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**

ఏబివిపి హుజురాబాద్ నూతన కమిటి కార్యదర్శిగా కోయల అంజి ఎంపికైనట్లు ఏబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ లు తెలిపారు. ఉపాధ్యక్షులు అజయ్, కిరణ్, వినయ్, రంజిత్, సంయుక్త కార్యదర్శులుగా పెరుగు అభిలాష్, హరీష్, అభి, హాస్టల్ ఇంచార్జిగా శివ, శనిగరపు దేవేందర్ లు ఎంపికైనట్లు వారు తెలిపారు.

## వెంకటాపుర్ శివారులో రోడ్డు ప్రమాదం

**సూర్య కోరుట్ల రూరల్**

సాయంత్రం ఐదు గంటల సమయంలో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో రోడ్డుప్రమాదం జరుగగా అది గమనించిన కోరుట్ల సిఐ సురేష్ బాబు బాధితులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. జగిత్యాల నుండి కోరుట్ల కు వచ్చే క్రమంలో చూసి వెంటనే తన పోలీస్ వాహనం లో ఆసుపత్రి కి తరలించి మానవత్వంచాటుకున్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- డిఎల్ఎస్ఏ సెక్రటరీ, జడ్జి స్వప్న రాణి**



**సూర్య సుల్తానాబాద్**

రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జ్ స్వప్నరాని అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జడ్జి స్వప్న రాణి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాలు అందరికీ న్యాయం జరగాలన్న ఉద్దేశంతో అన్ని కోర్టుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తు న్నామన్నారు. అన్యాయం జరిగిన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదిస్తే ఉచితంగా న్యాయం అందిస్తారని తెలిపారు .మైనర్లు వాహనాలు నడపరాదని మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారి తండ్రులను జైలుకు పంపుతారని తెలిపారు. వాహనాల చట్టం , సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ చట్టంపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి నరేష్ పటేల్ , ఆర్ ఝాన్సీ, శరత్ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఎస్ రాములు జన్మదినం వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన బి సి యువజన సంఘం రాష్ట్ర నాయకులు**

**సూర్య కోరుట్ల టౌన్.**



తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి నిరంతరం కృషి చేసిన మహనీయులు బి ఎస్ రాములు అని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. శనివారం రోజున జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పి జీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బి సి కమిషన్ మొట్ట మొదటి చైర్మన్ బి ఎస్ రాములు జన్మదినం పురస్కరించుకొని బి సి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రాములు సర్ జన్మదినంలో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తూ రాములు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,బి సి ల స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తమ వంతుగా కృషి చేయాలని వారిని ఈ సందర్భంగా కోరారు.ఇట్టి జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ ,పి జీ కళాశాలల సంయుక్త ప్రిన్సిపాల్ అశోక్,బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్,బి సి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీవో, ఎంపీవో.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజలు తమ చుట్టూ గల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీ ఓ ఆరిఫ్ హుస్సేన్ లు సూచించారు. శనివారం వారు మండల కేంద్రమైన శ్రీరాంపూర్ తో పాటు మోట్లపల్లి, చిన్న రాతు పల్లి, ఎదులాపూర్ గ్రామాలను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, ముళ్ళకంపలను ట్రాక్టర్ డోజర్ సహాయంతో తొలగించారు. పాఠశాలల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, నీటి నిల్వ ఉన్నచోట మొరం పోయించి చదును చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తల గురించి ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు. గ్రామాల్లో జరుగుతున్న నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలను గూర్చి పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేందర్ రెడ్డి, రాజేందర్, రాజు, ప్రసాద్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదు

**- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**

**సూర్య మంథని**



రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ లోని ప్రాథమిక సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సురేందర్ రెడ్డి తెలిపారు. యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసు పుస్తకం ,ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయన్నారు. రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, యూరియా కావలసిన రైతులు సహకార సంఘం లో సంప్రదించగలరని కోరారు. యూరియా మంథని నుంచి అక్రమంగా తరలిపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## నేడు గుండారంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఆదివారం రోజు న ఉత్సవం, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష వేడుకలో భాగం, శ్రీ సత్య సాయి పల్లకి సేవ, గాయత్రి కర్పూర హోమం, కుంకుమ పూజ, వేద పారాయణం, అష్టోత్తరం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సత్యసాయి సేవ కన్వీనర్ నూక రమేష్ తెలియజేశారు. ఇందులో గ్రామ సేవకులకు చిరు సత్కారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేత కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామోత్సవంలో భాగంగా ఈనెల 24 ఆదివారం రోజున సాయంత్రం నుండి గుండారం గ్రామంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవం వేడుకను నిర్వహిస్తున్నట్లు 8వ కాలనీ శ్రీ సత్యసాయి సమితి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ వేడుకలో మొదట గరిగంటి రాజయ్య ఇంటి నుండి ఆంజనేయ గుడి వరకు స్వామి వారి పల్లకీ సేవ వేడుక. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో భక్తులచే శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హోమం, స్త్రీ మూర్తులచే కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, శ్రీ సత్యసాయి అష్టోత్తరం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, అనంతరం గ్రామ సేవకులైన పారిశుధ్య, ఆశా కార్మికులకు, వైద్య సేవకులకు చిరు సత్కారం, భీమరథ శాంతి, కన్వీనర్ సందేశం, మంగళ హారతి, మహా ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని, నూతన భక్తులకు స్వామివారి చిత్రపటం అందజేసే ఇంటింటా సాయి-ప్రతి ఇంటా సాయి మొదలగు కార్యక్రమాలు జరుగునని, అందరూ హాజరై స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని కోరారు.

## ఎస్పి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న మల్యాల ఎస్ ఐ, నరేష్ కుమార్

**సూర్యమల్యాల**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఎస్పి కార్యాలయంలో శనివారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ అందుకున్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ అన్ని విభాగాలలో జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ఎస్ఐ గా నరేష్ కుమార్ ను అభినందించి ప్రశంస పత్రాన్ని ఎస్పి అశోక్ కుమార్ అందజేశారు

## జనహిత పాదయాత్రను విజయవంతం చేయండ

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి**

**01..సూర్య బోయినపల్లి..**



చొప్పదండి నియోజకవర్గం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తెలిపారు . బోయినపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవు అన్నారు.బోయినపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల పర మల్యాల నుండి మధురానగర్ వరకు జనహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణులు హాజరైతున్నందున బోయిన్పల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బోయిన్పల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని కానీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఎలాంటి విభేదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్, నాయకులు కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, బోయిని పరుశు రాం,తదితరులు ఉన్నారు.

## ప్రశాంసా పత్రం ను అందుకొన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు అంజయ్య

**సూర్య చందుర్తి**




దేశభక్తిని చాటేలా జోగాపూర్ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించేందుకు సిసిఆర్టి శిక్షకులు, హర్ ఘర్ తిరంగా వాలీంటియర్ మేడికాల అంజయ్య కృషి .స్వాతంత్ర్యయం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా మహోత్సవ్ (2022)లో భాగంగా కేంద్రం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో మరోసారి పాల్గొనే అవకాశం కల్పించినందున జోగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ,సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా వాలింటిర్ గా వ్యవహరిస్తు జాతీయ పతాక ఆవిష్కరణ విధానం, నియమాలను విధ్యార్థులకు అవగాహాన కల్పిస్తు దాదాపు 60 మంది విద్యార్థుల జాతీయ పతాక సెల్ఫిలను అప్ లోడ్ చేయించగా,60 మంది విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. వాలింటిర్ గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు అంజయ్య కు మినిస్ట్రి ఆఫ్ కల్చర్ ప్రశంసా పత్రం అందించి గౌరవించింది. విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంపోందించేలా కృషి చేస్తే , భావితరాల వారు దేశం కోసం పనిచేస్తారని, విద్యార్థులు చక్కటి క్రమశిక్షణను పాటిస్తారని అంజయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయనను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## రైతుల ఇంటి గోడలకు భూసేకరణ నోటీసులు

**-పోలీసు పహారాలో...**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ రైతులు భూసేకరణ నోటీసులు తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. దీంతో శనివారం రామగిరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.మహేష్ పోలీసుల బోట్ల చేరాలు సహకారంతో మేడిపల్లి శివారు కు చెందిన ప్రభుత్వ, పట్టా భూములకు చెందిన నోటీసులు ఇవ్వడానికి రాగా గ్రామంలో రైతులతో కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది. మేడిపల్లి-రామగిరిఖిల్లా శివారులో సుమారు 203 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను తీసుకోవడానికి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ తో పాటు గ్రామ సభ పూర్తి చేశారు. ఈ క్రమంలో సుమారు 56 మంది రైతులకు కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో కాసబోయిన సురేష్, రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో ఆయన ఈ నోటీసులతో గ్రామంలో రైతుల వద్దకు వెళ్లగా తీసుకోవడానికి పలువురు రైతులు నిరాకరించారు. పోలీసులు పహారా లో ఎలాంటి గొడవలు జరగకుండా నోటీసులను గోడలకు అంటించారు.

సూర్య
www.suryaa.com



# మహిళల ఆరోగ్యంకై మహిళా కాంగ్రెస్ కృషి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి - కళాశాలలో సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళల ఆరోగ్యంకై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తమ వంతు కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలొ నారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ ( సానిటరీ న్యాప్ కిన్ ) కార్యక్రమం లొ భాగంగా శనివారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర



మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి న్యాప్ కిన్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా శానిటరీ న్యాప్కిన్ పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మహిళలు మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండడంతో పాటు, క్యాన్సర్, రి ప్రోడక్టివ్ సమస్యలను నివారించడం, రుతుక్రమ సమయంలో శుభ్రత పాటించడం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని, ఇది ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుందని విజయలక్ష్మి చెప్పారు.ప్రతి మహిళా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఋతుక్రమ నేది మహిళా శరీరంలో జరిగే ఒక సహజమైన మార్పు మాత్రమేనని,ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా వైస్ ప్రసిడెంట్ అల్లాల సరిత, చిట్ల లత, రేణుక, పద్మ , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అలియా, కాలేజ్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## దెంగ్యూ నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలపై సోలార్ ప్లేట్లను ప్రభుత్వం పంపిస్తుందని దాన్ని బిగించే బాధ్యత చూసుకోవాలని అన్నారు. మురికి కాలువలో లార్వా దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ లను వేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ గృహాల సర్వే అసంపూర్తిగా ఉందని పూర్తిస్థాయిలో సర్వే చేయాలని కోరారు. ఇంటి పనులు నల్ల పనులు 100 శాతం వసూళ్లు చేయాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో గ్రామ కార్యదర్శులు ఉదయం నుండే గ్రామాల్లో ఉండి పారిశుధ్య పనులు చేయించాలని మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకునే బాధ్యత కార్యదర్శులపై ఉందని అన్నారు. ఎన్ ఎఫ్ బి ఎఫ్ పథకం కొరకు మృతుల పేర్లను నమోదు చేయాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా వీలైనన్ని మొక్కలు పెంచాలని సూచించారు. ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటి వృక్షాలుగా మారేలా చూసుకునే బాధ్యత ప్రతి గ్రామ కార్యదర్శి పై ఉందని స్పష్టం చేశారు. బియ్యం విశ్వకర్మ ఆన్లైన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ డిఎస్ఆర్ తప్పకుండా ఉండాలని అన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ పొగ తప్పకుండా పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్ తో పాటు గ్రామ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు భాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ పుట్టినరోజు వేడుకలు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఎండి అఫ్రోజ్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్ ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, గట్టేపెల్లి రాజశేఖర్ అమ్ముల ప్రవీణ్ ఎస్పీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## జన రద్దీ ప్రాంతాల్లో షీ టీం నిఘా

**సూర్య, సెంటినరీ కాలనీ**



జన రద్దీ ప్రాంతాల్లో షీ టీం నిఘా ఉంటుందని స్నేహలత అన్నారు. శనివారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, రామగిరి, సెంటినరీ కాలనీ, కలవచర్ల లోని ప్రగతి హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్ లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్ మాస్టర్ అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో టిపిసిసి లీగల్ సెల్ సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్స్ లో మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. టి పి సి సి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుంటి జగదీశ్వర్ సమక్షంలో న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి న్యాయవాదుల సలహాలు సూచనలు స్వీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ 41/ఏ సిఆర్పిసి బెయిలు విధానాన్ని రద్దు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, సీనియర్ న్యాయవాదులకు పెన్షన్, న్యాయవాదులకు ఇంటి మంజూరు, డెత్ బెనిఫిట్ 20 లక్షలకు పెంపు, మెడికల్ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం, ఏపీపీ జిపి నియామకల్లో కాంగ్రెస్ సైనికులకు అవకాశం కల్పించాలని పలువురు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు కోటగిరి వెంకటస్వామి, కొమ్మిరెడ్డి లింగారెడ్డి, అలల సత్యం, హఫీజ్, రజాక్, కీర్తి, దినేష్, వంగ వేణు, జేడీ సుధాకర్, నల్ల రాజేందర్, సురక్ష, ఆనంద్, సుమలత, ఏనుగు మల్లిక, నేరెటళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి ఆధ్వర్యంలో క్రీడ పోటీల ఎంపీకి పై సమావేశం

**సూర్య కోరుట్ల రూరల్**



మండల విద్యాధికారి గంగుల నరేశం ఆధ్వర్యంలో ఎస్, జీ ,ఎఫ్ ,గేమ్స్ ని కోరుట్ల మండలంలో నిర్వహణ గురించి పిడి, మరియు పిఇటి లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మండలంలో నిర్వహించే పోటీల గురించి తేదీలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు.తేదీ 09-10-2025 రోజున యు14 మరియు యు,17 బాలికలకు కబడ్డీ, ఖోఖో , వాలీబాల్ పోటీలను,తేదీలలో 10,10,2025 రోజున యు,14 మరియు యు,17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను..తేదీ 11,11,2025 రోజున బాలికలకు మరియు బాలురకు అథ్లెటిక్స్ అన్ని విభాగాల వారికి నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ పోటీలను స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మండల ఎస్జిఎఫ్ ,కన్వీనర్ అశోక్ బాయ్స్ హైస్కూల్ పిడి 99487 65002 గారిని మరియు ఐలాపూర్ పింకీ విజయ్ కుమార్ 995151 8737 గార్లని సంప్రదించగలరని మండల విద్యాధికారి నరేషం తెలిపారు.

## పి.ఆర్.బి.ఎం జూనియర్ కళాశాల స్వాగతోత్సవ తరంగ్ 2025

**సూర్య కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలోని పి.ఆర్.బి.ఎం జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు శనివారం రోజు స్థానిక పిబి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా స్వాగతోత్సవ కార్యక్రమం తరంగ్ 2025 నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులందరి కళలను సాకారం చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థిని,విద్యార్థులు మత్తు పదార్థాలకు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ప్రతిరోజు కళాశాలకు వస్తూ ఉన్నతమైన ఫలితాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రెసిడెంట్ ఎంఏ భారీ కేరళ హైస్కూల్ కరస్పాండెంట్, ట్రస్మా సెక్రెటరీ జి వెంకటేష్ కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్,ట్రస్మా ట్రెజరరీ దీపక్ ప్రగతి స్కూల్ కరస్పాండెంట్,లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ టి. సత్యనారాయణ,అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## పిజియోథెరఫీ జిల్లా అధ్యక్షునికి కళాశ్రీ సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ఫిజియోథెరఫీ ఎన్నికల్లో జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ ఓల్గాల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ ఫిజియోథెరఫీ సెంటర్లో డాక్టర్ అశోకును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఈ పదవి నాకు వృత్తిలో మరింత బాధ్యను పెంచింది అని, అసోసియేషన్ అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వొళ్ళం మల్లేశం, కోరుకంటి రామ్, వొల్లాల గంగాధర్ పాల్గొన్నారు..

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- రూరల్ సీఐ మొగిలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని ఇంపీరియర్ గార్డెన్స్ లో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల విధి నిర్వహణలపై పోలీసులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ మోగిలి మాట్లాడుతూ మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని,మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,మండపాల వద్ద డీజే సౌండ్ లతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతి యుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని,నిమర్జనం ఉదయం నుండి గణేష్ శోభయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు.తొమ్మిది రోజుల పాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టన జరగకుండా మండల పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని,మండల ప్రజలు,మండపాల నిర్వాహకులు సహకరి ంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్ర చారి,గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.